ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY

5



చిత్తూరు జిల్లా వార్తలు

ఆదివారం 20 ఏప్రిల్ 2025



నాయకుడు పుట్టడు. తయారవుతాడు. పరిస్థితులు తయారు చేస్తాయి. నిచ్చెనలు వేస్తాయి. అందుకోవడమే చాతుర్యం. నేపథ్యమూ, సంపదా అదనపు చేర్పు మాత్రమే. కృషి, పట్టుదల, ఓర్పు, ప్రజలతో మమేకమయ్యే గుణం.. ఇవీ ముఖ్యం. వీటన్నింటినీ పుణికిపుచ్చుకున్న వాడు నారా చంద్రబాబు నాయుడు. ఉమ్మడి చిత్తూరు జిల్లా రాజకీయ చరిత్రలో ఎన్నటికీ చెరగని సంతకం. ఈ రైతుబిడ్డ రాజకీయ ప్రస్థానంలో ప్రతి మలుపూ ఒక ఆశ్చర్యం.. అవకాశాలను వెతుక్కుంటూ వెళ్లిన తీరు అద్భుతం! నేడు 75వ పుట్టినరోజు జరుపుకుంటున్న చంద్రబాబుకు జిల్లా ప్రజల జేజేలు!

కుప్పం చంద్రుడు.. దటీజ్ చంద్రబాబు! 6వ పేజీలో





వెంకన్న సేవలో సినీ తారలు

తిరుమల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): సినీ హీరోయిన్లు సమంత, కయాదు లోహర్ తిరుమల వెంకన్నను దర్శించుకున్నారు.'డ్రాగన్' సినిమాతో మంచి గుర్తింపు పొందిన కయాదు లోహర్ శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు.సమంత తాను నిర్మిస్తున్న 'శుభం' సినిమా హీరో హర్షిత్‌రెడ్డి, హీరోయిన్ శ్రియ తదితరులతో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీకాళహస్తి వెళ్లిన ఆమె వాయులింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

జేఈఈలో మెరిశారు



భానుచరణ్ రెడ్డి అరుణ్‌కుమార్



మణిదీప్‌రెడ్డి, మహేష్, కృష్ణవంశీ, నిఖిల్



జస్వంతి, ధనుష్, హిమేష్ రాఘవ చంద్ర, వంశీకృష్ణారెడ్డి,



యశ్విత

తిరుపతి (విద్య), ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాలకోసం నిర్వహించిన జేఈఈ మెయిన్స్-2 పరీక్షల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సాధించారు. ఓపెన్ కేటగిరీలో శ్రీకాళహస్తికి చెందిన ఎం. భానుచరణ్‌రెడ్డి 99.99 పర్సంటైల్ సాధించి 158వ ర్యాంకు పొందారు. 99.98 పర్సంటైల్‌తో తిరుపతికి చెందిన మణిదీప్‌రెడ్డి 274వ ర్యాంకు, మహేష్ 298వ ర్యాంకు, కృష్ణవంశీ 331వ ర్యాంకు, చిత్తూరుకు చెందిన నిఖిల్ 386వ ర్యాంకు, తిరుపతికి చెందిన జస్వంతి 458వ ర్యాంకు, 99.97 పర్సంటైల్‌తో చిత్తూరుకు చెందిన ధనుష్ 466వ ర్యాంకు,అనంతపురం పెనుగొండకు చెందిన హిమేష్ రాఘవ చంద్ర 502వ ర్యాంకు సాధించారు. ఈడబ్ల్యుఎస్ విభాగంలో 99.938 పర్సంటైల్‌తో తంబళ్లపల్లె మండలం కుక్కరాజపల్లెకు చెందిన అరుణ్ కుమార్‌రెడ్డి 82వ ర్యాంకు సాధించగా వంశీకృష్ణారెడ్డి 98వ ర్యాంకు సాధించారు. ఇక బాలికల విభాగంలో 99.90 పర్సంటైల్‌తో తిరుపతికి చెందిన యశ్విత 1535వ ర్యాంకు సాధించి గ్రేటర్ రాయలసీమలో టాప్ ర్యాంకర్‌గా నిలిచారు.

సుదీర్ఘ నిరీక్షణకు తెర

డీఎస్సీ నిర్వహణకు షెడ్యూల్ విడుదల

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 1478 టీచర్ పోస్టుల భర్తీ

చిత్తూరు సెంట్రల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : ఏళ్ళ తరబడి టీచర్ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న డీఎస్సీ అభ్యర్థుల నిరీక్షణ ఫలించింది. డీఎస్సీ నిర్వహణకు శనివారం రాత్రి ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. నేడు విడుదల కానున్న నోటిఫికేషన్‌తో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో దాదాపు 1478 ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుంది. ప్రభుత్వ, జడ్పీ, ఎంపీపీ, మున్సిపల్ యాజమాన్యాల పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ, వ్యాయామ) 1473 పోస్టులు భర్తీ చేయనుండగా, ట్రైబల్ వెల్ఫేర్ (ఆశ్రమ) పాఠశాలల్లో మరో ఐదు పోస్టులు(మ్యాథ్స్ 1, ఫిజిక్స్ 1, బయాలజీ 1, ఎస్జీటీ 2)తో కలుపుకుని మొత్తంగా 1478 టీచర్ పోస్టులు భర్తీ కానున్నాయి. జూన్ 6వ తేదీ నుంచి జూలై 6వ తేదీ వరకు సబ్జెక్టుల వారీగా డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తారు.టీచర్ ఖాళీల భర్తీతో ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య తగ్గే అవకాశాలు ఉన్నాయి.

విభాగం	ఖాళీ పోస్టులు
ఎస్జీటీ	976
ఎస్ఏ తెలుగు	38
ఎస్ఏ హిందీ	17
ఎస్ఏ ఇంగ్లీష్	104
ఎస్ఏ మ్యాథ్స్	30
ఎస్ఏ ఫిజిక్స్	29
ఎస్ఏ బయాలజీ	63
ఎస్ఏ సోషల్	130
ఎస్ఏ ఫిజికల్ ఎడ్యుకేషన్	86
ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలు	5
మొత్తం	**1478**

గతేడాది నవంబరులోనే టెట్ ఫలితాలు

మెగా డీఎస్సీ ప్రకటిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అందుకు అనుగుణంగా గతేడాది జూలైలో టీచర్స్ ఎలిజిబులిటీ టెస్టు (టెట్) పరీక్షలు నిర్వహించి, ఫలితాలను నవంబరు మొదటి వారంలో విడుదల చేసింది. చిత్తూరు జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాలు, ఇతర ప్రాంతాలకు చెందిన 6876 మంది పరీక్షలు రాసారు. టెట్‌లో అర్హత సాధిస్తేనే డీఎస్సీ రాయడానికి అర్హులవుతారు.

తప్పు సరిదిద్దమంటే ఒకటిన్నర లక్ష అడిగారు

ఏసీబీ వలలో సదుం తహసీల్దారు,అమ్మగారిపల్లె వీఆర్వో



తహసీల్దారు ఎస్.ఎం.హుస్సేన్, వీఆర్వో మహబూబ్ బాషా

సదుం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : సదుం ఇన్‌చార్జి తహసీల్దారు ఎస్.ఎం.హుస్సేన్, అమ్మగారిపల్లె వీఆర్వో మహబూబ్ బాషా ఏసీబీ తనిఖీల్లో పట్టుబడ్డారు.శనివారం మధ్యాహ్నం జరిపిన తనిఖీల్లో వీఆర్వో మహబూబ్ బాషా రూ.75 వేల లంచం సొమ్ముతో పట్టుబడినట్లు ఏసీబీ ఏఎస్పీ వీహెచ్ విమలకుమారి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన భూసంరక్ష పథకం నిర్వహణలో భాగంగా స్థానిక రైతు షఫీవుల్లాకు చెందిన సెటిల్మెంట్ భూమి 5.60 ఎకరాలకు అదనంగా అయనకు చెందని 27 సెంట్ల భూమిని కలిపి డీకేటీ భూమిగా చూపిస్తూ పట్టాలు అందించారు. దీనిపై తన సెటిల్మెంట్ భూమిని డీకేటీగా చూపించారని,తప్పును సరిదిద్దాలని షఫీవుల్లా డిప్యూటీ తహసీల్దారు,ఇన్‌చార్జి తహసీల్దారు ఎస్.ఎం.హుస్సేన్‌ను కోరాడు.రెండు నెలల పాటు తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా రెవెన్యూ అధికారుల్లో స్పందన లేదు. చివరికి రూ.1.50 లక్షలు లంచం డిమాండ్ చేయగా అంత ఇచ్చుకోలేనని ప్రాధేయపడ్డ షఫీవుల్లా బేరసారాలాడి రూ.75 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు.అయితే లంచం ఇవ్వడం ఇష్టపడని షఫీవుల్లా ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.దీంతో ఏసీబీ అధికారుల సూచన మేరకు శనివారం మధ్యాహ్నం తహసీల్దారు కార్యాలయ ఆవరణలో వీఆర్వో మహబూబ్ బాషా చేతికి షఫీవుల్లా రూ.75వేలు అందజేస్తుండగా పట్టుకున్నారు.ఇన్‌చార్జి తహసీల్దారు ఎస్.ఎం.హుస్సేన్ సూచన మేరకే తాను డబ్బు తీసుకున్నట్లు వీఆర్వో మహబూబ్ బాషా చెప్పడంతో ఇద్దరిపై కేసు నమోదు చేశారు. చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు సమక్షంలో విచారణ చేపట్టినట్లు ఏఎస్పీ తెలిపారు.ఏసీబీ డీఎస్పీ జెస్సీ ప్రశాంతి, సిబ్బంది పాల్గొన్నారు. ఇలాంటి బాధితులు మండలంలో ఎవరైనా ఉంటే తమను 9440446130, 9440446190 నెంబర్లలో సంప్రదించాలని ఏఎస్పీ సూచించారు.



ఏసీబీకి పట్టించిన షఫీవుల్లా

ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ప్రమాదం



ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులతో 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు అర్బన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ప్రమాదమని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం ఈ-చెక్ థీమ్ పేరుతో నిర్వహించిన కార్యక్రమాన్ని చిత్తూరు నగరపాలక కార్యాలయంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, మేయర్ అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ నరసింహప్రసాద్‌లతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడో శనివారం మెరుగైన పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. ఈసారి నెల రోజుల పాటు ఎలక్ట్రానిక్ వేస్ట్ నిర్వహణలో భాగంగా ఈ-చెక్ కార్యక్రమాన్ని అన్ని నగరపాలక, పురపాలక, గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు ఐదువేల మెట్రిక్ టన్నుల ఈ-వేస్ట్ ఉత్పత్తి అవుతుందనే అంచనా ఉందన్నారు. గృహాలు, దుకాణాలు, ఇతర చోట్ల ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సంబంధిత సిబ్బందికి అప్పగించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల భాగస్వామ్యంతోనే కాలుష్యంలేని చిత్తూరు సాధ్యమవుతుందన్నారు. డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఎంహెచ్‌వో డాక్టర్ లోకేష్, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

రేపు పలమనేరులో 'పీజీఆర్ఎస్'

చిత్తూరు అర్బన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పలమనేరు ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమం ప్రత్యేకంగా జరుగుతుందని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పలమనేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని బాధితుల నుంచి తాను, జేసీ అర్జీలు స్వీకరిస్తామని పేర్కొన్నారు. కాగా, కలెక్టరేట్‌లో యథావిధిగా పీజీఆర్ఎస్ కార్యక్రమం జరుగుతుందన్నారు.

రూ.146 కోట్లతో 400 పాఠశాలల అభివృద్ధి

సమగ్ర శిక్ష ఏపీసీ వెంకటరమణ

చిత్తూరు సెంట్రల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): కుప్పం నియోజకవర్గంలోని 400 పాఠశాలలను రూ.146 కోట్ల ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేయనున్నట్లు సమగ్ర శిక్ష ఏపీసీ వెంకటరమణ తెలిపారు. శనివారం తన చాంబర్లో మీడియాతో మాట్లాడుతూ.. కుప్పం నియోజకవర్గంలోని కుప్పం, రామకుప్పం, శాంతిపురం, గుడుపల్లె మండలాల్లోని కేజీబీవీలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఆయా మండలాల్లోని 396 ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, జూనియర్ కళాశాలల్లో అవసరమైన అదనపు తరగతి గదులు, మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు చెప్పారు. గుడుపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏకంగా రూ.40 లక్షలతో ప్రహరీ నిర్మించనున్నట్లు వెల్లడించారు. పనుల పురోగతిపై ఎస్ఎస్ ఈఈ మధుసూదనరావుతో తరచూ సమీక్షిస్తున్నట్లు చెప్పారు.

22న ఐసీడీఎస్‌లో 'కో-ఆర్డినేటర్' పోస్టులకు మౌఖిక పరీక్షలు

చిత్తూరు అర్బన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో ఖాళీగా ఉన్న బ్లాక్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ల పోస్టుల భర్తీకి ఇది వరకు కంప్యూటర్ పరీక్ష నిర్వహించారు. ఇందులో అర్హత సాధించిన అభ్యర్థులకు ఈనెల 22 తేదీన ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో జిల్లా ఎంపిక కమిటీ ద్వారా మౌఖిక పరీక్షలు నిర్వహించనున్నట్లు ఐసీడీఎస్ అధికారి వెంకటేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ విద్యార్హతలు, ఉద్యోగ అనుభవం, కుల ధ్రువీకరణ పత్రం, వ్యక్తిగత గుర్తింపు కార్డులతో హాజరుకావాలని కోరారు.

డీసీసీబీలో కొనసాగుతున్న విచారణ

● బ్యాంకు మాజీ సీఈవో, బోర్డు డైరెక్టర్లు, చైర్‌పర్సన్ పీఏ హాజరు

చిత్తూరు కలెక్టరేట్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు గత పాలకవర్గం చేసిన అవినీతి, అక్రమాలపై సహకారచట్టం సెక్షన్-51 కింద విచారణ చిత్తూరులోని డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో కొనసాగుతోంది.ఇప్పటివరకు 40 మంది సాక్షుల విచారణ జరిగింది.ఈనెల 24 లేదా 27వ తేదీతో విచారణ ముగియనున్నట్లు సమాచారం.ఐదేళ్ళ వైసీపీ పాలనలో అప్పటి పాలకవర్గ చైర్‌పర్సన్ ఎం. రెడ్డెమ్మ పదవీ కాలంలో జరిగిన అవినీతి అక్రమాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. విచారణ అధికారిగా కలెక్టర్‌చే నియమితులైన డీఆర్వో మోహన్‌కుమార్ గతనెల 21వ తేది సెక్షన్-51పై 50మందికి నోటీసులు జారీచేస్తూ విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. ఇప్పటివరకు 40 మంది హాజరుకావాల్సివుండగా, ఇద్దరుముగ్గురు తప్ప మిగిలినవారంతా హాజరై తమ వాంగ్మూలాలిచ్చారు. శనివారం బ్యాంకు మాజీ సీఈవో మనోహర గౌడ్, డైరెక్టర్లు షేక్ మస్తాన్ సాహెబ్, డి. హరినాథ రెడ్డి, టి. ఊతప్ప, చైర్‌పర్సన్ పీఏ సుధాకర్ విచారణకు హాజరై తమపై వచ్చిన అభియోగాలపై వివరణను అందజేశారు. అవసరమైతే మరో విడత విచారణ చేపట్టి తుది నివేదికను కలెక్టర్‌కు డీఆర్వో మోహన్ కుమార్ అందజేయనున్నారు.


మూడు మండలాల్లో 41డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

చిత్తూరు కలెక్టరేట్, ఏప్రిల్ 19: జిల్లాలో ఎండలు మరింత ముదురుతున్నాయి. మొన్నటివరకు 40 డిగ్రీలు వరకు నమోదౌతున్న పగటి ఉష్ణోగ్రతలు శనివారం 41 డిగ్రీలకు పెరిగాయి. నగరిలో 41.4, శ్రీరంగరాజపురం, తవణంపల్లె మండలాల్లో 41.2, గుడిపాల, చిత్తూరు మండలాల్లో 40.8, యాదమరిలో 40.3, గంగాధరనెల్లూరులో 40.1 పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.బంగారుపాళ్యంలో 38.6, పులిచెర్ల, పూతలపట్టు, రొంపిచెర్ల, వెదురుకుప్పం మండలాల్లో 38.1, చౌడేపల్లె, ఐరాల, కార్వేటినగరం, నింద్ర, పాలసముద్రం, పెనుమూరు, విజయపురం మండలాల్లో 37.7, సోమలలో 37.6, గుడుపల్లె, శాంతిపురం మండలాల్లో 37.3, సదుంలో 37.1, గంగవరం, పెద్దపంజాణి మండలాల్లో 36.2, వి.కోటలో 35.2, రామకుప్పంలో 34.9, పలమనేరులో 34.8, పుంగనూరులో 34.7, బైరెడ్డిపల్లెలో 34.4, కుప్పంలో 33.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

1989కి ముందు

అడవుల్లో అవస్థల దారులు.. పల్లెలకు ఎద్దుల బండి బాటల వంటి డొంక దారులు.. నియోజకవర్గం మొత్తం రెండే రెండు హైస్కూళ్లు.. ఒక్కటే జూనియర్ కాలేజీ. ఆపై చదవాలంటే కర్ణాటకకు పరుగులు.. సజ్జ, రాగి సంగటే ఆహారం. వస్తు మార్పిడితోనే వ్యాపారం. ఆరెంపీలదే వైద్యం.. ఏ ఉద్యోగికైనా కుప్పం ఒక పనిష్మెంట్ ప్రాంతం.


...చంద్రబాబు తన రాజకీయ కార్యక్షేత్రంగా కుప్పం ప్రాంతాన్ని ఎంచుకునే నాటికి ఉన్న పరిస్థితి ఇది.



చంద్రబాబు వచ్చాక

ఎటునుంచి ఎటు వెళ్లాల్సి వచ్చినా సిమెంటు రోడ్లు.. ద్రావిడ విశ్వవిద్యాలయం, వైద్య, ఇంజనీరింగ్ కళాశాలలు, ప్రతి గ్రామంలో బడులు.. అత్యాధునిక వ్యవసాయ పద్ధతులతో లాభసాటిగా మారిన వ్యవసాయం.. బేకరీలు, హోటళ్లు.. కుప్పంలో ఆగి కదిలే రైళ్లు.. రెక్కలు విప్పుకోబోతున్న విమానాశ్రయం.. చల్లని ఈ ప్రాంతం ఇప్పుడు ఉద్యోగులకు స్వర్గధామం.

... ఇప్పటికి 8 సార్లు కుప్పం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన నారా చంద్రబాబు నాయుడు చేసి చూపిన అభివృద్ధి ఇది.







కుప్పం 75 ఏళ్ల చంద్రుడు

కుప్పం ఆంధ్రజ్యోతి

వ్యవసాయ విప్లవం

ఒకప్పుడు కుప్పం ప్రాంతంలో వర్షాధార వ్యవసాయమే సాగేది. సామలు, రాగులు లాంటి మెట్ట పంటలు వేసి ఆకాశంవైపు చూసే వారు రైతులు. వానలు కురిస్తే సరి, లేదంటే అప్పుల్లో మునిగిపోయే వారు. ఇటువంటి చోట.. ఇజ్రాయిల్ టెక్నాలజీతో వ్యవసాయంలో విప్లవం తీసుకొచ్చారు చంద్రబాబు. రామకుప్పం మండలం చెల్దిగాని పల్లె ఈ ప్రయోగాలకు వేదిక అయ్యింది. తక్కువ నీటితో అత్యధిక దిగుబడి సాధించడం ఇజ్రాయిల్ టెక్నాలజీతో సాధ్యం. సంప్రదాయ సాగుకే అలవాటు పడిన అప్పటి రైతులు తొలిరోజుల్లో ఆధునిక సాంకేతికతకు మొగ్గు చూపలేదు. ఫలితాలు చూశాక ఇప్పుడు ప్రతి రైతూ బిందు, తుంపర్ల సేద్యమే చేస్తున్నాడు. గ్రీన్ హౌస్‌లు ఏర్పాటు చేసుకున్నారు. ఇండో ఇజ్రాయిల్ భాగస్వామ్యంతో 22.8 ఎకరాల స్థలంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ, కూరగాయలు, పూలు)ను 2019లో రూ.9 కోట్ల వ్యయంతో కుప్పంలో ఏర్పాటు చేశారు.ఇక్కడ 19పాలీ హౌస్‌లు, ఒక ఫారం పాండ్, రెండు నీటి నిల్వ బ్యాంకులతోపాటు కోల్డ్ స్టోరేజీ రూము,విషింగ్/గ్రేడింగ్ యంత్రాలున్నాయి. ఉద్యాన రైతులకు ఎంతో ఉపయోగపడుతున్న సీవోఈకి గతేడాది ప్రతిష్ఠాత్మకమైన స్కోచ్ అవార్డు లభించింది.ఇక చెల్దిగానిపల్లె, కమతమూరు గ్రామాలలో ఉద్యాన రైతు సంఘాలను ఏర్పాటు చేసి రోజాలు, చేమంతులు, క్యాప్సికం, క్యాబేజీ, బీన్స్ రైతులనుంచి సేకరించి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసి లాభాలు గడిస్తున్నారు.తిరుమల ఆలయానికి సైతం పూలు, కూరగాయలు ఇక్కడి నుంచి సరఫరా అవుతున్నాయి. కుప్పానికి పట్టుగూళ్ల మార్కెట్టు కూడా వచ్చింది.శాంతిపురం మండలం నక్కనపల్లెలో రైతు లు పట్టు ఉత్పత్తిలో రాష్ట్రస్థాయి అవార్డులు కూడా పొందారు. నియోజకవర్గవ్యాప్తంగా నెలకు 150మెట్రిక్ టన్నుల బైవోల్టిన్ పట్టు గూళ్లు ఉత్పత్తవుతున్నాయి.

చదువుల కుప్పం ఆరోగ్యానికి భరోసా

ఒకప్పుడు కుప్పంలో, రామకుప్పం మండలం బందార్లపల్లెలో మాత్రమే జడ్పీ ఉన్నత పాఠశాలలు నడిచేవి. కుప్పంలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉండేది. డిగ్రీ చదవాలంటే కర్ణాటక రాష్ట్రం కేజీఎఫ్‌కి వెళ్లాల్సిన పరిస్థితి. ఇక వైద్యం విషయానికి వస్తే కుప్పంలో ఆస్పత్రి ఉండేది కానీ, వైద్య సదుపాయాలు అంతంతమాత్రమే. ఆర్‌ఎంపీలు చేసే అరకొర వైద్యమే ప్రజలకు దిక్కు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత కుప్పం ప్రభుత్వాస్పత్రి అత్యాధునిక వైద్య సదుపాయాలతో కూడిన వంద పడకల ఆస్పత్రిగా మారింది. ప్రైవేటు యాజమాన్యంలో కార్పొరేట్ స్థాయిలో పీఈఎస్ వైద్య కళాశాల, ఆస్పత్రి ఏర్పాటయ్యాయి. మరోవైపు గ్రామానికి ఒకటిరెండు పాఠశాలలు స్థాపించారు. ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాలలు ఇబ్బడిముబ్బడిగా వెలిశాయి. కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ప్రైవేటు యాజమాన్యంలో ఏర్పాటై సాంకేతిక విద్యను మప్పుతోంది. తాజాగా కుప్పం మండలం బైరుగానిపల్లెలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు స్థలం కేటాయించారు.

హంద్రీనీవాతో కృష్ణా నీళ్లు

ఈ ప్రాంతంలో ఒకప్పుడు చిన్నపాటి నీటి కుంటలు, చెరువులు తప్ప మరో సాగునీటి వ్యవస్థ లేదు. పాలారు నది నియోజకవర్గంలోనే ప్రవహిస్తున్నా వర్షాకాలంతో తప్ప ఎప్పుడూ నీళ్లుండేవి కావు. చంద్రబాబు సీఎం అయ్యాక పాలారు నదిపై చెక్ డ్యామ్‌లు నిర్మించారు. 2014-2019 నడుమ రూ.575 కోట్ల అంచనా వ్యయంతో హంద్రీ-నీవా కుప్పం బ్రాంచి కెనాల్ పనులకు శ్రీకారం చుట్టారు. 2019కి ముందే సుమారు 80 శాతం పనులు పూర్తయ్యాయి.అయితే మధ్యలో వైసీపీ అధికారంలోకి రావడంతో కాలువ పనులు దాదాపు ఆగిపోయాయి. మళ్లీ 2024లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాలువ లైనింగ్ పనులకు 97.7 కోట్లు మంజూర య్యాయి. రామకుప్పం మండల పరిధిలో ఈ పనులు ప్రస్తుతం వేగవంతంగా సాగుతున్నాయి.ఈ కాలువ పూర్తయితే పలమనేరు-కుప్పం నియోజకవర్గాల పరిధిలోని 8 మండలాల్లో 110 చెరువులకు నీళ్ల చేరి, 6300 ఎకరాల ఆయకట్టుకు సాగునీరందుతుంది. అలాగే తాగునీటి సమస్య కూడా చాలా వరకు పరిష్కారమవుతుంది. మరోవైపు పాలారు మీద ఇప్పటికే ఉన్న చెక్ డ్యామ్‌ల పునరుద్ధరణకు కూడా నిధులు మంజూరయ్యాయి.

బంగారు బాటలు

డొంక దారులు, బండి బాటలు.. ఇవే రహదారులంటే ఒకప్పుడు కుప్పంలో. చుట్టూ అడవి, మధ్యలో పల్లెలు, ఒక పల్లెనుంచి మరో పల్లెకు నడకదారులు. క్రూర మృగాల భయం. పలమనేరు నుంచి కుప్పం మీదుగా తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరికి ఒకేఒక సింగిల్ రోడ్డు. కుప్పం నడిబొడ్డున రైల్వే గేటు. దానికి ఇటూఇటూ బారులుతీరి నిలిచిపోయే వాహనాలు. తీవ్రమైన ట్రాఫిక్ సమస్య. చంద్రబాబు వచ్చాక ఫ్లై ఓవర్ వచ్చింది. ట్రాఫిక్ సమస్య తగ్గింది. పలమనేరు-కృష్ణగిరి మధ్య రహదారి నాలుగు లేన్లుగా మారుతోంది. ప్రతి గ్రామానికి నాలుగు వైపులనుంచీ తారు, సిమెంటు రోడ్లు. ఎటు నుంచి ఎటు వెళ్లాలన్నా సాఫీగా సాగే ప్రయాణం. గ్రామగ్రామానా అంతర్గత సిమెంటు రోడ్లు, రక్షిత మంచినీటి సౌకర్యం. బెంగళూరు రాకపోకలు సాగించే ప్రతివొక్క ఎక్స్‌ప్రెస్ రైలు కుప్పంలో ఆగుతోంది. ఇక ఉద్యాన పంటల రవాణాకోసం అనుకున్న కార్గో ఎయిర్ పోర్టు, మరింత విస్తరించి డొమెస్టిక్ ఎయిర్ పోర్టుగా మారడానికి అంచనాలు తయారయ్యాయి. ఇప్పటికే స్థల సేకరణ పూర్తయింది.

'కడా'తో పక్కా అభివృద్ధి ప్రణాళిక

కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడా)తో నియోజకవర్గ పక్కా అభివృద్ధి ప్రణాళిక తయారవుతోంది. కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ నేతృత్వంలో జీరో పావర్టీ దిశగా కార్యకలాపాలు సాగుతున్నాయి. పక్కా ఇళ్లకోసం నియోజకవర్గంలో 14,469 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రభుత్వానికి జాబితా పంపారు. సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్తు ప్రాజెక్టును కుప్పం మండలం నడిమూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇక్కడ ఇప్పటికే 75 శాతం సోలార్ విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచితంగా కనెక్షన్లు ఇస్తున్నారు. ఈ పథకాన్ని నియోజకవర్గం మొత్తం విస్తరించడానికి అవసరమైన కసరత్తు నడుస్తోంది.రాబోయే అయిదేళ్లలో కుప్పానికి పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు రానున్నాయి. దీని కోసం కడా ఇప్పటికే పునాది సిద్ధం చేసింది. ఆలీప్, మదర్ డెయిరీ, ఇ-రాయిస్, టెక్నాల్ ఎనర్జీ, కోవై క్లాసిక్ ఇండస్ట్రీస్, పౌ చెన్, అడిడాస్, యాసిక్స్, న్యూ బ్యాలెన్స్, సాలోమన్ అండ్ టిబర్ ల్యాండ్ తదితర కంపెనీలతో ఇప్పటికే ఎంఓయూలు కుదుర్చుకున్నారు.ఆయా కంపెనీలకు నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో భూములను కేటాయించారు. ఇవిగాక ఈజీ మార్ట్, 1ఎం1బీల ద్వారా వ్యాపార, కెరీర్ గైడెన్స్ ఇస్తున్నారు. ఈ కంపెనీల ద్వారా సమీప భవిష్యత్తులో 30 వేల ఉద్యోగాలు కల్పించనున్నారు. మరోవైపు కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారీపై కసరత్తు నడుస్తోంది. సింగపూర్‌నుంచి వచ్చిన కన్సల్టెన్సీ ద్వారా సర్వే చేస్తున్నారు.యూజీడీ, అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిసిటీ, వాటర్ పైపులైన్లతోపాటు సమగ్రమైన అభివృద్ధి రెండేళ్ల కాల వ్యవధిలో పూర్తవుతుందని అంచనా. ఆలీప్ ద్వారా మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ప్రాజెక్టు సాగుతోంది.

క్రమశిక్షణకు, నిజాయితీకి మారు పేరుగా నిలిచిన పరిపాలనాదక్షుడు. ఎలాంటి సంక్షోభాలనైనా దీటుగా ఎదుర్కోగలిగే బహుముఖ ప్రజ్ఞాశాలి .. దశాబ్దల ముందే అభివృద్ధిని పసిగట్టే విజనరీ.. 75 ఏళ్ల తన జీవితంలో సుమారు 47 ఏళ్లు ప్రజా జీవితానికే అంకితం చేసిన నాయకుడు..మన గడ్డ మీద పుట్టిన బిడ్డ. ఆయన రాజకీయ పాఠాలు నేర్చుకున్నది ఇక్కడే. తన వ్యూహ నైపుణ్యాలను నిరూపించుకున్నదీ ఈ నేలమీదే. చిత్తూరు ఉమ్మడి జిల్లా కేంద్రంగా నడిచిన నారా చంద్రబాబు నాయుడు అడుగుల విశేషాలు ఇవి.. నేడు 75వ పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా ఆంధ్రజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం...

- చిత్తూరు, ఆంధ్రజ్యోతి

దటీజ్ చంద్రబాబు..!

- సంక్షోభాలనే అవకాశాలుగా మార్చుకున్న మేరునగధీరుడు
- తొలి రాజకీయ అడుగులు జిల్లాలోనే

తొలి అడుగులోనే ఢీ అంటే ఢీ

కాంగ్రెస్ పార్టీలో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన చంద్రబాబు మంత్రివర్గంలో కూడా చోటు దక్కించుకున్నారు. కాంగ్రెస్ వర్గ రాజకీయాల్లో వేగంగా పట్టు పెంచుకున్నారు. అప్పటికే జిల్లా కాంగ్రెస్‌లో పాతుకుపోయిన నల్లారి అమరనాథరెడ్డి వంటి బలమైన నేతను ఢీకొన్నారు.ఆయన్ను ఎదుర్కొనేందుకు జిల్లాలో నాటి సీనియర్ నేతలైన మంత్రి సి.దాస్, రాయలసీమ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్, పీలేరు ఎమ్మెల్యే మొఘల్ సైఫుల్లా బేగ్ వంటి నేతల మద్దతు తీసుకున్నారు. ఐదేళ్ళ స్వల్ప వ్యవధిలోనే జిల్లాలో బలమైన వర్గ నేతగా ఆవిర్భవించారు.

జడ్పీ చైర్‌పర్సన్‌గా కుతూహలమ్మ ఎన్నిక

కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించిన అభ్యర్థిని కాదని కుతూహలమ్మను జడ్పీ ఛైర్‌పర్సన్‌గా చేసిన సందర్భం.. చంద్రబాబు రాజకీయ వ్యూహ చతురతకు అద్దం పడుతుంది. చిత్తూరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పదవి 1980లో ఎస్సీలకు రిజర్వయింది. కాంగ్రెస్ అధిష్ఠానం నగరి సమితి అధ్యక్షుడు దొరస్వామిని పార్టీ అధికారిక అభ్యర్థిగా ప్రకటించింది. ఈ నిర్ణయం వెనుక అప్పటి సీనియర్ మంత్రి నల్లారి అమరనాథరెడ్డి ఉన్నారని గ్రహించిన చంద్రబాబు తన వర్గం తరపున అప్పటికి చిన్నగొట్టిగల్లులో ప్రభుత్వ వైద్యురాలిగా పనిచేస్తున్న గుమ్మడి కుతూహలమ్మను అభ్యర్థిగా రంగంలోకి దింపారు. గెలిపించుకోవడానికి కృషి చేశారు. మంత్రి దాసు (సత్యవేడు), పీలేరు, మదనపల్లె ఎమ్మెల్యేలు జీవీ చంద్రశేఖర రెడ్డి, గంగారపు వెంకటనారాయణ, వాయల్పాడు, బంగారుపాళ్యం, చిన్నగొట్టిగల్లు, పుంగనూరు, పలమనేరు సమితీల ప్రెసిడెంట్లు చింతల సురేంద్ర రెడ్డి, అరగొండ రాజా రెడ్డి, బుడుగు భాస్కర రెడ్డి, రామకృష్ణారెడ్డి (అమరనాథ రెడ్డి తండ్రి), రామే గౌడ్‌లతో పాటు గల్లా అరుణకుమారి తండ్రి పాటూరు రాజగోపాల నాయుడు వంటివారు చంద్రబాబుకు మద్దతుగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన దొరస్వామికి మాత్రం చెంగల్రాయ నాయుడు, నల్లారి అమరనాథ రెడ్డి, అప్పట్లో సమితి ప్రెసిడెంట్‌గా ఉన్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి తదితరులు మద్దతు ఇచ్చారు. జడ్పీ ఎన్నిక సమయంలో కోఆప్షన్ మెంబర్‌గా కుతూహలమ్మను ప్రపోజ్ చేసి ఎన్నుకున్నారు. దీంతో ఆమెకు కూడా ఓటింగ్‌లో పాల్గొనే హక్కు వచ్చింది. ఓటు హక్కు కలిగిన మదనపల్లె ఎమ్మెల్యే వెంకటనారాయణరెడ్డి కేరళలోని ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో ఉన్నారు. ఆయనను చంద్రబాబు వ్యతిరేక వర్గం తమ క్యాంపులోకి తీసుకువెళ్లేందుకు ప్రయత్నించింది. విషయం తెలుసుకున్న చంద్రబాబు వెంకటనారాయణరెడ్డిని కేరళ నుంచి తీసుకొచ్చేశారు. ఒక్క ఓటు తేడాతో కుతూహలమ్మ జడ్పీ ఛైర్‌పర్సన్‌గా గెలిచారు. ఈ పరిణామం చంద్రబాబు రాజకీయ జీవితంలోనే ఒక మలుపుగా మారింది. దీనిపై అధిష్ఠానం సీరియస్ అయింది. చంద్రబాబుతో పాటు మంత్రి దాసు, రాయలసీమ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్ సైఫుల్లాబేగ్‌ను సస్పెండ్ చేసింది. అయితే కొన్నాళ్ల తర్వాత సస్పెన్షన్ ఎత్తేశారు.

గురువు చంద్రబాబు

కుతూహలమ్మ నిత్యం చంద్రబాబుకు శిష్యురాలిగా చెప్పుకునేది. అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ అయ్యాక కూడా పబ్లిక్ మీటింగుల్లో నాకు గురువు చంద్రబాబే అని చెప్పుకునే వారు.

టీడీపీలోకి ఇలా వచ్చారు

1978-83 మధ్యలో చంద్రగిరి నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా పనిచేసిన చంద్రబాబు 1983లో చంద్రగిరి నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి టీడీపీ అభ్యర్థి మేడసాని వెంకట్రామానాయుడు చేతిలో ఓటమి చెందారు. 1984లో ఎన్టీఆర్ వైద్యం కోసం అమెరికా వెళ్లినప్పుడు నాదెండ్ల భాస్కర రావు కాంగ్రెస్‌తో చేతులు కలిపి అడ్డదారిలో అధికారాన్ని చేజిక్కించుకున్నాడు. అప్పటికే భువనేశ్వరిని పెళ్లి చేసుకుని ఎన్టీఆర్ అల్లుడిగా ఉన్న చంద్రబాబు, ఆ ఉపద్రవాన్ని తిప్పికొట్టడానికి రంగప్రవేశం చేశారు. ఎమ్మెల్యేలందర్నీ మైసూరులో క్యాంపు నిర్వహించి బలప్రదర్శన చేసి నెల రోజుల్లోనే మళ్లీ ఎన్టీఆర్‌ను సీఎం చేశారు. దీంతో ఎన్టీఆర్ ఆయనకు పార్టీ ప్రధాన కార్యదర్శి పగ్గాలను అప్పగించారు. అలా చంద్రబాబు అప్పటి నుంచి టీడీపీలో కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. ఆ తర్వాత కొన్నాళ్లు కర్షక పరిషత్ ఛైర్మన్‌గా కూడా పనిచేశారు.

జిల్లాలో ఎదురులేని నేతగా

చంద్రబాబు టీడీపీ ప్రధాన కార్యదర్శిగా ఉంటూ పార్టీ మీదే ఎక్కువగా ఫోకస్ చేసేవారు. నియోజకవర్గాల వారీ సమావేశాలను ఆయా ప్రాంతాల్లో కింద కూర్చొని మరీ నిర్వహించేవారు. చిత్తూరు- పుత్తూరు రోడ్డులోని ఆర్‌ఎల్‌ఎన్ కళ్యాణమండపానికి ఎదురుగా ఉన్న మామిడి తోటలో ఎన్నోసార్లు కింద కూర్చొని సమావేశమయ్యేవారు. మండల పార్టీ ప్రెసిడెంట్లను కూడా పేరు పెట్టి పిలిచేంత పట్టును పెంచుకున్నారు.సంస్థాగతంగా పార్టీపై పట్టు పెంచుకున్న చంద్రబాబు 1985 ఎన్నికల నుంచీ జిల్లాలో ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపు విషయంలో ప్రభావం చూపుతూ వచ్చారు. తన మద్దతుదారులకు టికెట్లు ఇప్పించడంతో పాటు వారి గెలుపుపై కూడా వ్యక్తిగత శ్రద్ధ చూపించారు. పార్టీలో అసంతృప్తులను,అసమ్మతి వర్గీయులను బుజ్జగించడం,సర్దుబాట్లు చేయడం, అభ్యర్థులకు పార్టీ ఇచ్చే ఆర్థిక సాయానికి తోడు వ్యక్తిగతంగా సాయం చేయడం వంటి చర్యలతో ఎమ్మెల్యేలు నైతికంగా చంద్రబాబు వైపు మొగ్గు చూపడం మొదలైంది. అలా జిల్లాలో పూర్తిస్థాయి పట్టు సాధించారు. ఆ క్రమంలో మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమ నాయుడు వంటి బలమైన నేతలు తొలుత చంద్రబాబును వ్యతిరేకించినా తర్వాత చంద్రబాబుతో కలిసిపోయి ఆయన వెన్నంటి నడిచారు. దీంతో జిల్లా టీడీపీలో చంద్రబాబుకు ఎదురే లేకుండా పోయింది.



ఏఎస్ మనోహర్ ఎన్నిక కోసం

1994లో ఎన్నికల్లో 15 స్థానాలకు గానూ చిత్తూరు మినహా 14 చోట్ల టీడీపీ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలిచారు. చిత్తూరులో మాత్రం టీడీపీ అభ్యర్థి ఏఎస్ మనోహర్ పోటీ చేసి ఓడిపోయారు. 1995లో వచ్చిన మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ అధిష్ఠానం ఏఎస్ మనోహర్‌ను ఛైర్మన్ అభ్యర్థిగా ఎంపిక చేసింది. మొత్తం 35 వార్డులుండగా... జిల్లాలోని 14 మంది ఎమ్మెల్యేలు చిత్తూరులో మకాం వేశారు. చంద్రబాబు ఆధ్వర్యంలో ఒక్కో ఎమ్మెల్యేకి రెండు వార్డుల ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఫైనాన్స్ మినిస్టర్ హోదాలో ఉండి చంద్రబాబు చిత్తూరులోనే మకాం వేసి ఏఎస్ మనోహర్‌ను గెలిపించుకున్నారు. జ్యోతినాథ్ కాంగ్రెస్ తరపున, సీకే లావణ్య స్వతంత్రంగా పోటీ చేసి ఏఎస్ మనోహర్ చేతిలో ఓడిపోయారు.

ద్రావిడ వర్సిటీ 'అవుట్ సోర్సింగ్'కు మంచిరోజులొచ్చాయ్!

రెండో విడత వేతన బకాయిల మంజూరుకు ప్రభుత్వం సుముఖం ● త్వరలోనే రూ.5.3 కోట్లు విడుదల

కుప్పం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): కుప్పంలోని ప్రతిష్ఠాత్మక ద్రావిడ విశ్వవిద్యాలయం అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఈతిబాధలు త్వరలోనే తొలగనున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఏళ్లతరబడి పెండింగులో ఉన్న వేతన బకాయిల మంజూరుకు ప్రభుత్వం సుముఖంగా ఉంది. దీనిపైనే ప్రస్తుతం కసరత్తు నడుస్తోంది. ఈ కసరత్తు పూర్తయితే రెండో విడతలో రూ.5.3 కోట్ల నిధులు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఖాతాలకు జమ కానున్నాయి.

ద్రావిడ విశ్వవిద్యాలయంలో వేతనాలు సక్రమంగా అందే రోజుల్లో 254 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేసేవారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేతనాలు సరిగ్గా అందకపోవడంతో వారి సంఖ్య 234కు తగ్గింది. సుమారు రెండేళ్లుగా వేతనాలు చెల్లించకపోవడంతో అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య ప్రస్తుతం 222కు పరిమితమైంది. వేతన బకాయిలు చెల్లించాలంటూ ఉద్యోగులు సుమారు మూడు నెలల పాటు సమ్మెలో ఉన్నారు. అయితే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతన బకాయిలపై దృష్టి పెట్టింది. ఈ ఉద్యోగుల్లో చాలామంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారు కావడంతో వారి పరిస్థితి దీనంగా మారింది. దీంతో ప్రభుత్వం ఎలాగైనా బకాయిలు చెల్లించడానికి సంకల్పించింది. మానవతా దృక్పథంలో ఆలోచించిన ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన మూడునాలుగు నెలల్లోనే ఆరునెలల వేతన బకాయిలు రూ.2.86 కోట్లు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు చెల్లించారు. దీని తర్వాత ఫిబ్రవరి నెలలో ద్రావిడ విశ్వవిద్యాలయం అధికారులు అప్పటిదాకా ఉన్న బకాయిలకు సంబంధించి రూ.4.5 కోట్ల నిధులకోసం నివేదిక ప్రభుత్వానికి పంపారు. అయితే ఇది మార్చి నెలలో వెనక్కు వచ్చింది. తర్వాత అదే నెలలో మార్చి, ఏప్రిల్ నెలలు కూడా కలిపి మొత్తం సమ్మె కాలంలోని 3 నెలలు కలుపుకుని మొత్తం 13 నెలలకు సంబంధించి రూ.5,31,75,541 వేతన బకాయిలకోసం రెండోసారి నివేదిక ప్రభుత్వానికి పంపారు. ఈ నివేదిక ఇప్పుడు ప్రభుత్వ ఆర్థిక శాఖ వద్ద ప్రాసెస్‌లో ఉంది. దీనిపై ప్రభుత్వం సుముఖంగానే ఉన్నట్లు విశ్వవిద్యాలయ వర్గాలు చెబుతున్నాయి. ఏప్రిల్ నెల వరకు ఉన్న మొత్తం అన్ని నెలల వేతన బకాయిలు త్వరలోనే అంటే ఈ నెలాఖరులోగా లేదా, మే నెల మొదటి వారంలో ప్రభుత్వం మంజూరు చేసే అవకాశం ఉన్నది. అయితే సమ్మె కాలంలోని 3 నెలల వేతనాలు మంజూరు కావాలంటే తొలుత వర్సిటీ ఈసీ అనుమతి కావాలి. ఇప్పటిదాకా అనుమతి లేకపోవడంతో ఆ మేరకు బకాయిలు పెండింగులో పడే అవకాశం ఉంది. కానీ, సమ్మె కాలంలోని వేతన బకాయిల విషయంలో ఈసీ అనుమతి పొందడానికి సైతం విశ్వవిద్యాలయ అధికార వర్గాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. దీనిపై ఇన్‌చార్జి రిజిస్ట్రార్ కిరణ్ కుమార్‌ను వివరణ కోరగా, మొత్తం 234 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతన బకాయిలు రూ.5.3 కోట్లకు ప్రభుత్వానికి నివేదిక పంపామని చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వం సుముఖంగానే ఉన్నట్లు తెలిసిందన్నారు.



పట్టాలు తప్పిన గూడ్స్ రైలు





పట్టాలు తప్పిన రైలు

బాలాయపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం వెందోడు - నిడిగల్లు రైల్వేస్టేషన్ల మధ్యలోని జయంపు సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి తిరుపతి నుంచి విజయవాడ వైపు వెళుతున్న గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. అడ్డుగా వచ్చిన గేదెలను రైలు ఢీకొనడంతో పట్టాలు తప్పింది. అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే రైలును నిలిపివేశారు. ఈ ఘటనతో ఈ మార్గంలో కొంత సమయం పాటు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రైల్వే అధికారులు పట్టాలకు మరమ్మతులు చేపట్టి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు. ఈ ఘటనలో దాదాపు 10 గేదెలు చనిపోయినట్లు అధికారులు తెలిపారు.

అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

ఎస్పీ మణికంఠ



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ మణికంఠ, డీఎస్పీ పార్థసారథి

కుప్పం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ మణికంఠ చందవోలు హెచ్చరించారు. రౌడీ షీటర్ మూర్తి అలియాస్ రెమో చేసిన దాడిలో మహబూబ్‌బాషా అనే మెకానిక్ మృతి చెందిన నేపథ్యంలో శనివారం ఎస్పీ కుప్పం చేరుకుని డీఎస్పీ పార్థసారథితో కలిసి పరిస్థితులను సమీక్షించారు. మహబూబ్ బాషాను హత్య చేసిన రెమోను అరెస్టు చేసినట్లు తెలిపారు. రెమోపై పలు కేసులు ఉన్నాయన్నారు. కారులో అత్యంత వేగంగా వస్తున్న రెమోను మెల్లగా వెళ్లమని చెప్పడంతో అతను మహబూబ్‌బాషాను హత్య చేశాడన్నారు. కుప్పంలో ఇలాంటివి పునరావృతమైనా, అసాంఘిక చర్యలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. ఇప్పటికే కుప్పం నియోజకవర్గంలో గంజాయి రవాణా అరికట్టామని తెలిపారు.

కుక్కను చంపాడని కేసు నమోదు

రామకుప్పం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పెంపుడు కుక్కను చంపిన ఓ వ్యక్తిపై రామకుప్పం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ వెంకటమోహన్ కథనం మేరకు.. మండల పరిధి నారాయణపురంతాండాకు చెందిన మాదేశ్‌నాయక్ ఓ కుక్కను పెంచుకుంటున్నాడు. ఈనెల 17న ఆ కుక్క అదే గ్రామానికి చెందిన విజయ్‌కుమార్‌నాయక్‌కు చెందిన పెంపుడు కుక్కతో తలపడి కరిచింది. ఆ కక్షతో అదే రోజు రాత్రి విజయ్‌కుమార్‌నాయక్ ఆ కుక్కను నరికేశాడు. రంగస్వామినాయక్ ఇంటి ముందు తల, మొండెం వేరుగా పడి ఉన్న కుక్కను మాదేశ్‌నాయక్ గమనించాడు. తమ కుక్కను విజయ్‌కుమార్‌నాయక్ నరికి చంపేశాడని శనివారం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. విజయ్‌కుమార్‌నాయక్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారిపై కత్తితో దాడి

పరిస్థితి విషమం



రుయాలో చికిత్స పొందుతున్న సురేశ్‌రెడ్డి

తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): తిరుపతికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారిపై ఇద్దరు దుండగులు కత్తితో దాడిచేశారు. ఈ ఘటన శనివారం చింతచేనులో చోటు చేసుకుంది. ఈస్ట్ సీఐ రామకృష్ణ కథనం మేరకు.. చింతల చేనుకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి సురేశ్‌రెడ్డికి, అతడి స్నేహితుడు ప్రసాద్‌కు కొంతకాలంగా గొడవలు ఉన్నాయి. శనివారం మంచిగా ఫోన్‌లో మాట్లాడిన ప్రసాద్ తర్వాత సురేశ్‌రెడ్డి ఇంటికి వెళ్లాడు. తొలుత మాటలు కలిపాడు. మాటమాట గొడవకు దారితీసింది. పథకం ప్రకారం తనవెంట తెచ్చుకున్న కత్తితో సురేశ్‌రెడ్డిపై దాడిచేయడంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని పోలీసులు రుయా ఆస్పత్రికి తరలించారు. నిందితుడు ప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తిరుమలేశుడి సర్వదర్శనానికి 18 గంటలు

తిరుమల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి):తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 18 గంటల సమయం పడుతోంది. శనివారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి నారాయణగిరిలోని 4 షెడ్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 6 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు. గురువారం హుండీ ఆదాయం రూ.3.27 కోట్లు రాగా, శుక్రవారం 58,519 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 30,360 మంది తలనీలాలు సమర్పించారు.

సర్వశ్రేయాస్ ట్రస్టుకు రూ.10 లక్షల విరాళం

టీటీడీ సర్వశ్రేయాస్ ట్రస్టుకు శనివారం రూ.10 లక్షలు విరాళంగా అందింది. బెంగళూరుకు చెందిన బీఎంకే నగేష్ తరఫున టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి విరాళం డీడీని తిరుమలలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు.

బంగారు తిరుచ్చిపై కల్యాణ వెంకన్న

చంద్రగిరి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): శ్రీనివాసమంగాపురంలో శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చి వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారి సుప్రభాత సేవతో మేల్కొలిపి, నిత్యకట్ల కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవర్లను కల్యాణ మండపంలో వేంచేపు చేసి, ఆగమ శాస్త్రోక్తంగా కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ఆవరణలో ఉత్సవర్లకు ఊంజల్ సేవను కన్నులపండువగా నిర్వ హించారు. అనంతరం ఉత్సవర్లను విశేషంగా అలంకరించారు. తిరుచ్చి వాహనంపై స్వామిని అధిష్ఠింపజేశారు. స్వామి ఆలయ మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ప్రత్యేక డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్లు వెంకటస్వామి, మునిచెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, అర్చకులు బాలాజీరంగాచార్యులు, శేషాద్రిచార్యులు, నారాయణాచార్యులు, పార్థసారధి, జమేదర్ చిరంజీవి, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమల ఘాట్‌లో అదుపుతప్పిన టెంపో

● భక్తులు సురక్షితం



తిరుమల, ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): తిరుమల మొదటి ఘాట్‌రోడ్డులో శనివారం టెంపో అదుపుతప్పి చెట్టును ఢీకొంది. కర్ణాటకకు చెందిన ఓ భక్తబృందం శ్రీవారి దర్శనం ముగించుకుని టెంపో వాహనంలో శనివారం రాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. 14వ మలుపువద్ద వాహనం అదుపుతప్పి ఎడమవైపునున్న చిన్నపాటి గట్టును దాటి చెట్టును ఢీకొంది. అదృష్టవశాత్తు వాహనంలోని ప్రయాణికులందరు చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు. బ్రేక్ ఫెయిల్ కావడంతో ప్రమాదం జరిగిందని డ్రైవర్ తెలిపాడు.

రైలు నుంచి పడి యువకుడి దుర్మరణం

పూతలపట్టు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): గంగాధరనెల్లూరుకు చెందిన ప్రవీణ్ (21) పనినిమిత్తం తిరుపతికెళ్లి శనివారం సాయంత్రం స్వగ్రామానికి తిరిగి రైలులో బయల్దేరాడు. ముత్తిరేవుల సమీపాన రైలు నుంచి పడటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. చిత్తూరు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపటి నుంచి 'రేర్ ఎర్త్'పై అంతర్జాతీయ సదస్సు

ఎస్వీయూకు తరలిరానున్న 200 మంది దేశ, విదేశీ ప్రతినిధులు



మాట్లాడుతున్న వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, సదస్సు కన్వీనర్ దేవప్రసాదరావు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలో సోమవారం నుంచి అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. సైన్స్, టెక్నాలజీ అండ్ అప్లికేషన్స్ ఆఫ్ రేర్ ఎర్త్ అంశంపై మూడు రోజులు ఈ సదస్సు కొనసాగనుంది. ఎస్వీయూ ఫిజిక్స్ - పద్మావతి వర్సిటీ బయో టెక్నాలజీ సంయుక్తంగా చేపట్టిన ఈ సదస్సుకు సంబంధించిన వివరాలను ఎస్వీయూ వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు శనివారం మీడియాకు వెల్లడించారు. ముంబైకి చెందిన రేర్ ఎర్త్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ సదస్సులో 200 మంది దేశ, విదేశీ ప్రతినిధులు పరిశోధనా పత్రాలు సమర్పిస్తారని తెలిపారు. సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ దేవప్రసాదరాజు మాట్లాడుతూ సోమవారం ఉదయం 9.30 గంటలకు పద్మావతి వర్సిటీ ఇందిర ప్రియదర్శిని ఆడిటోరియంలో సదస్సు ప్రారంభం కానుందన్నారు. సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ పద్మావతి, హెచ్ఆర్డీ డైరెక్టర్ విజయలక్ష్మి, ప్రొఫెసర్ ఎంఎల్‌పీ రెడ్డి, ప్రొఫెసర్ సీకే జయశంకర్ పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో సినీనటి సమంత



సమంతను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం ప్రముఖ సినీ హీరోయిన్ సమంత దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. తాను నిర్మాతగా మారి తీసిన శుభం సినిమా విజయవంతం కావాలని స్వామి అమ్మవార్లను ప్రార్థించారు. అనంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేద పండితులు ఆమెను ఆశీర్వదించి, స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ద్రావిడ వర్సిటీలోనూ త్వరలో ఇంజనీరింగ్ కోర్సులు



వర్సిటీ అధికారులకు నివేదిక అందజేస్తున్న కమిటీ సభ్యులు

గుడుపల్లె, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): కుప్పం ద్రావిడ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సులను ప్రారంభించేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు. విధివిధానాల రూపకల్పన కోసం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులైన పద్మావతి మహిళా వర్సిటీ, వేలూరు విట్ యూనివర్సిటీ ఆచార్యులు వెంకటకృష్ణ, రాజశేఖర్‌బాబు శనివారం తమ నివేదికను వర్సిటీ అధికారులకు అందజేశారు. విట్ వర్సిటీలో ఉన్న ఇంజనీరింగ్ భవనాలను, వసతులను పరిశీలించిన సభ్యులు తమ నివేదికలో వాటి వివరాలను పొందుపరిచారు. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం నుంచే ద్రావిడ వర్సిటీలో కంప్యూటర్‌సైన్స్, కంప్యూటర్ సైన్స్ విత్ మిషన్ లెర్నింగ్ కోర్సులు ప్రారంభించేందుకు తీసుకోవాల్సిన చర్యలను కూడా నివేదికలో పొందుపరిచారు.

వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో టీటీడీ చైర్మన్ తనిఖీలు

తిరుమల, ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): శ్రీవారి దర్శనార్థం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు శుక్రవారం రాత్రి ఆకస్మిక తనిఖీలు చేశారు. రద్దీ పెరిగిన క్రమంలో నారాయణగిరిలోని షెడ్లు, క్యూలైన్లు, కంపార్టుమెంట్లను తనిఖీ చేసి భక్తుల సౌకర్యాలపై ఆరా తీశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

పక్కా ప్లానింగ్..!

కత్తులతో బెదిరించి మీనాక్షి పాన్ మసాలా హోల్‌సేల్ దుకాణంలో రూ.6.30 లక్షల చోరీ

కొనుగోలు చేసిన వ్యక్తే ప్రధాన నిందితుడు

సహకరించిన మరో ముగ్గురి కోసం పోలీసుల గాలింపు

పుత్తూరు అర్బన్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ముగ్గురు వ్యక్తులు బుల్లెట్ వాహనంపై వచ్చారు.. పాన్ మసాలా హోల్‌సేల్ దుకాణంలోకి చొరబడి డబ్బులు ఇవ్వమని యజమానికి కత్తులు చూపి బెదిరించారు. రూ.6.30 లక్షల నగదును తీసుకుని ఉడాయించారు. పక్కా ప్లానింగ్‌తోనే ఈ చోరీకి పాల్పడ్డారు. ఈ సంఘటన శనివారం పుత్తూరులోని ఆర్డీఎం గేటు, మరాఠి గేటు మధ్యన ఈశ్వరీ కల్యాణమండపం పక్కనే మీనాక్షి పాన్ మసాలా హోల్ సేల్ దుకాణంలో ఉదయం 7 గంటల సమయంలో చోటుచేసుకుంది. సీఐ సురేంద్ర నాయుడు కథనం మేరకు.. పాన్ మసాలాల కోసం పిచ్చాటూరుకు చెందిన ఠాగూర్ రూ.4.30 లక్షలు నగదు చెల్లించి పాన్ మసాలాల లోడ్‌ను బొలెరో ట్రక్కుకు లోడ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ముగ్గురు వ్యక్తులు బుల్లెట్‌పై అక్కడకు చేరుకున్నారు. ఇద్దరు వ్యక్తులు మాత్రమే హోల్‌సేల్ దుకాణంలోకి చొరబడ్డారు. కౌంటర్‌లో ఉన్న యజమాని తనయుడు మహేంద్రకు కత్తులు చూపారు. నగదు తీయమంటూ బెదిరించారు. నా వద్ద నగదు లేదని మహేంద్ర చెప్పినా వినిపించుకోలేదు. నీ వద్ద నగదు ఉందని మాకు తెలుసంటూ సమాధానం ఇచ్చారు. ఠాగూర్ ఇచ్చిన నగదుతో పాటు అంతకుముందు వేరొక వ్యక్తి ఇచ్చిన రూ.2 లక్షల నగదును తీసుకెళ్లిపోయారు. అంతే కాకుండా వారి సెల్‌ఫోన్‌లు కూడా తీసుకెళ్లారు. ఈ క్రమంలో వారిని నిలువరించే ప్రయత్నం చేసిన మహేంద్ర కుడి భుజంపై కత్తితో గాయం చేశారు. అలాగే అతడి అసిస్టెంట్ సునీల్ కూడా అడ్డుకోబోయాడు. అతడిని తీవ్రంగా గాయపరిచారు. నగదుతో బైక్‌లో పుత్తూరు ఆర్టీసీ బస్టాండ్ వైపు పరారైన నిందితులను వెంబడించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. నిందితులు తప్పించుకు పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగారు. పిచ్చాటూరుకు చెందిన ఠాగూరును అదుపులోకి తీసుకుని విచారించారు. చేసిన తప్పును ఒప్పుకున్నాడు. నిందితుల వివరాలను తెలియజేశాడు. కాగా, ఆ నిందితులు చెన్నైకు చెందిన నేరస్తులుగా గుర్తించామని, వారిని అదుపులోకి తీసుకునేందుకు పుత్తూరు పోలీసుల బృందం బయలుదేరి వెళ్లిందని సీఐ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. నిందితులను త్వరితగతిన అదుపులోకి తీసుకుని నగదు రికవరీ చేస్తామని సీఐ స్పష్టం చేశారు.

శ్రీకాళహస్తీశ్వరుడి సేవలో వీవీఎస్ లక్ష్మణ్



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని శనివారం మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు ఆయనను ఆశీర్వదించి, స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోజా అనుచిత వ్యాఖ్యలపై జనసేన మండిపాటు

● దిష్టిబొమ్మ దహనం



రోజా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న జనసేన నాయకులు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పెండ్లి మండపం వద్ద శనివారం జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోట వినుత ఆధ్వర్యంలో మాజీ మంత్రి రోజా దిష్టిబొమ్మకు చెప్పుల దండ వేసి దహనం చేశారు. వినుత మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్, ఆయన కుమారుడిపై రోజా అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. నగరి ప్రజలు బుద్ధి చెప్పినా రోజా మారలేదన్నారు. మరోసారి ఇలా మాట్లాడితే రోజా ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివకుమార్, చంద్రశేఖర్, తోట గణేష్, నాగరాజు, చంద్రశేఖరరావు, లక్ష్మి, రాజ్యలక్ష్మి, నితీష్, వెంకటరమణయాదవ్, లక్ష్మణ్‌యాదవ్, శీను, వినోద్, లక్ష్మణ్, మహేష్, సురేష్, దుమ్ము, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యను అందించాలి



ఎమ్మెల్యే అమరనాథరెడ్డి నుంచి బహుమతులు అందుకున్న విద్యార్థులు

పలమనేరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అన్నారు. ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చి ఒలంపియాడ్ నిర్వహించిన పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన చైతన్య ఈ టెక్నో స్కూల్ విద్యార్థులను ఆయన శనివారం అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం సురేష్, ఆర్ఐ చక్రధర్, ప్రిన్సిపాల్ సుభాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో తల్లీబిడ్డ ఆరోగ్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీడీపీవో ఇందిరా ప్రియదర్శిని

పలమనేరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు, పిల్లల తల్లుల తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని పలమనేరు సీడీపీవో ఇందిరా ప్రియదర్శిని పేర్కొన్నారు. శనివారం పలమనేరు మున్సిపాలిటీలోని గొబ్బిళ్ల కోటూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నజ్మా, కార్యకర్తలు లోహిత, చిలకమ్మ, ఎస్. ఉషా, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

బెంగాల్‌లో హిందువులకు రక్షణ కల్పించాలి



ఆర్డీవో భవానికి వినతిపత్రం అందజేస్తున్న వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకులు

పలమనేరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): బెంగాల్‌లో హిందువులపై జరుగుతున్న దౌర్జన్యాలపై శనివారం వీహెచ్‌పీ, బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు జాతీయ రహదారిపై మానవహారం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. అనంతరం పలమనేరు ఆర్డీవో భవానికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ, బీజేపీ, ఆర్ఎస్ ఎస్ నాయకులు సిద్దయ్య, సత్యప్రకాశ్, శరవణ, రంగ నాయకులు మాట్లాడుతూ వెంటనే పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించి హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండు చేశారు.

బురద రోడ్డుతో గిరిజనుల కష్టాలు



అధ్వానంగా ఉన్న గిరిజన కాలనీకి వెళ్లే రోడ్డు

పలమనేరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పలమనేరు మండలం పెంగరగుంట పంచాయతీ ముసలిమడుగు గ్రామం నుంచి యానాది కాలనీకి రోడ్డు సౌకర్యం లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొద్దిపాటి వర్షం కురిసినా గ్రామానికి ఉన్న మట్టిరోడ్డు పూర్తిగా బురదమయంగా మారుతోంది. దీంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, పలమనేరుకు వచ్చే గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆటోలు సైతం కాలనీకి రావడానికి రోడ్డు సౌకర్యం లేదని నిరాకరిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి గిరిజన కాలనీకి రోడ్డు బాగు చేయించి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

మార్కెట్ యార్డులో పనులు వేగవంతం చేయాలి



ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసులునాయుడును సన్మానిస్తున్న నాయకులు

సోమల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): సోమల వ్యవసాయ మార్కెట్ యార్డులో అసంపూర్తి పనులు వేగవంతం చేయాలని ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు సూచించారు. శనివారం ఆయన అధికారులు, టీడీపీ నాయకులతో కలిసి పనులను పరిశీలించారు. సోమల-కందూరు మార్గంలోని మార్కెట్ యార్డులో అసంపూర్తిగా ఉన్న పనులను కార్యదర్శి సరళాదేవి, కాంట్రాక్టర్ ఆదినారాయణరెడ్డితో సమీక్షించారు. మే నెలలో టమోటా సీజన్‌కు యార్డులో లైసెన్సుదారులకు దుకాణాల కేటాయింపు తదితర వివరాలు సేకరించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు చైర్మన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ మహేంద్రరెడ్డి, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు పీఎం. మల్లికార్జున, శివశంకర్, మహేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మురళి, జిల్లా కార్యదర్శి రామనాథం, ప్రకాశ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే పారదర్శకంగా నిర్వహించాలి

కల్లూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): భూముల రీ సర్వే పారదర్శకంగా నిర్వహించాలని తహశీల్దార్ జయసింహ తెలిపారు. పులిచెర్ల మండలం బందారువారిపల్లి రెవెన్యూ గ్రామంలో శనివారం రీ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సచివాలయంలో గ్రామసభ నిర్వహించిన అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భూముల రీ సర్వేతో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. రైతులు తమ సమస్యలను రీ సర్వే అధికారుల దృష్టికి తీసురావాలని, సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం అవుతాయన్నారు. సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలని సూచించారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారి గిరిప్రకాష్, ఆర్ఎస్ డీటీ దిలీప్ కుమార్, మండల సర్వేయర్ మార్కొండయ్య, టీడీపీ నాయకులు గోవిందయ్య, శ్రీనివాసులురెడ్డి, నరేంద్రచౌదరి, రవీంద్రారెడ్డి, వెంకట్రామనాయుడు, యల్లారెడ్డి, జగన్నాథరెడ్డి, వీఆర్‌వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

మెకానిక్ కుటుంబానికి
రూ.3 లక్షల ఆర్థిక సాయం



చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల తదితరులు

కుప్పం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రౌడీ షీటర్ మూర్తి అలియాస్ రెమో చేతిలో హత్యకు గురైన మెకానిక్ మహబూబ్‌బాషా కుటుంబాన్ని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్. మునిరత్నం, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బీఆర్. సురేశ్‌బాబు శనివారం పరామర్శించారు. కుటుంబానికి రూ.3 లక్షలు చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఆ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



బోరు పనులు ప్రారంభిస్తున్న రాజ్‌కుమార్ తదితరులు

కుప్పం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఎన్డీయే ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ అన్నారు. కుప్పం పురపాలక సంఘం 7వ వార్డు పరిధిలోని వడ్డెపల్లెలో శనివారం తాగునీటి కోసం బోరు పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గ ప్రజల దాహార్తి తీర్చేందుకు ఇప్పటికే కోట్ల రూపాయల నిధులు విడుదల చేశారని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ 10వ క్లస్టర్ ఇన్‌చార్జి ప్రతాప్, 11వ క్లస్టర్ ఇన్‌చార్జి రవి, మున్సిపల్ ఉపాధ్యక్షుడు ఆర్ముగం, యూనిట్ ఇన్‌చార్జి మాణిక్యం, అంబేడ్కర్ యువసేన అధ్యక్షుడు గోపి, బూత్ ఇన్‌చార్జి కమలేశ్, రాజేశ్, మున్సిపల్ ఎస్సీసెల్ అధ్యక్షుడు క్రాంతి కుమార్, అంజాద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా టపాసులు నిల్వలపై చర్యలు



దుకాణాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ నాగేశ్వరరావు, రెవెన్యూ అధికారులు

చౌడేపల్లె, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా టపాకాయలు నిల్వ ఉంచితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ఆయన రెవెన్యూ అధికారులతో కలిసి టపాసుల దుకాణాల నిర్వాహకుల ఇళ్లు, గోడౌన్లలో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ భారతి, వీఆర్‌వో శ్రీపతిరెడ్డి పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిని నిర్మూలిద్దాం



కుష్టువ్యాధిపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ వెంకటప్రసాద్

చౌడేపల్లె, ఏప్రిల్ 19 (ఆంధ్ర జ్యోతి): కుష్టు, క్షయవ్యాధులను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక పీహెచ్‌సీలో రోగులు, వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. స్పర్శలేని తెల్లమచ్చలు ఉన్న వారు స్థానిక పీహెచ్‌సీలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమలో డాక్టర్ పవన్‌కుమార్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేషన్ అందలేదని మహిళల నిరసన



నిరసన తెలుపుతున్న మహిళలు

పుంగనూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం ఇవ్వకుండా డీలర్, వాహనదారుడు వేలిముద్రలు వేస్తే వచ్చే నెల బియ్యం ఇస్తామని చెప్పడంతో కార్డుదారులు నిరసన వ్యక్తం చేశారు. శనివారం పుంగనూరు విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రశాంత్‌నగర్ మహిళలు బియ్యం ఇవ్వకపోవడంపై నిరసన తెలిపారు. స్థానిక మేలుపట్లలోని రేషన్ షాపులో గత రెండు నెలలుగా రేషన్ బియ్యం, చక్కెర ఇవ్వలేదని, బియ్యం వాహనదారుడిని అడిగితే డీలర్ ఇవ్వలేదని.. డీలర్‌ను అడిగితే ప్రభుత్వం రేషన్ బియ్యం తక్కువగా సరఫరా చేస్తున్నారని, బియ్యం తీసుకోని వారికి డబ్బులు ఇస్తామని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్డుదారులు వరలక్ష్మీ, ప్రమీళ, విజయలక్ష్మీ, లలిత, సరోజమ్మ, మరియమ్మ, ఆఫీరా, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంతో పర్యావరణ పరిరక్షణ



కుప్పం డిపో ఆవరణలో పాల్గొన్న ఎమ్మెల్సీ కంచర్ల తదితరులు



పలమనేరు:ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

కుప్పం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ నిషేధంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్.మునిరత్నం, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బీఆర్.సురేష్‌బాబు అన్నారు. కుప్పంలోని ఆర్టీసీ బస్టాండు ఆవరణలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నాయకులు, అధికారులతో కలిసి ఆర్టీసీ ఆవరణను శుభ్రం చేశారు. కౌన్సిలర్లు, ఆర్టీసీ డీఎం, తహశీల్దారుఒ చిట్టిబాబు, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజరు దినేశ్, డీలర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

- కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీలో శనివారం స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. తెలుగు యువత నాయకుడు చెక్కునత్తం మణి, టీడీపీ నాయకులు మునిరత్నం, రామప్ప, రవి, కృష్ణప్ప, మాదేశ్, సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.
- సోమల: ఎలక్ట్రానిక్ వ్యర్థాలను వృథాగా ఎక్కడంటే అక్కడ పడేయరాదని ఎంపీడీవో నారాయణ తెలిపారు. శనివారం సోమల, కందూరు, పెద్దఉప్పరపల్లెలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవోలు కేశవరెడ్డి, శివరత్న, ఏపీవో షౌకత్, వైస్ ఎంపీపీ ప్రభాకర్, టీడీపీ మండలాధ్యక్షుడు సుబ్రహ్మణ్యంనాయుడు, నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.
- కల్లూరు: గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వం లక్ష్యమని ఇన్‌చార్జి ఎంపీడీవో రాజశేఖర్‌బాబు, ఎంఈవోలు శిద్దరామయ్య, పోకల తాతయ్య, మండల వ్యవసాయాధికారి హరిప్రసాద్ తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.
- చౌడేపల్లె: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యమని ఎంపీడీవో లీలామాధవి అన్నారు. శనివారం దిగువపల్లెలో పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈవోపీఆర్డీ కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్ పాల్గొన్నారు.
- రొంపిచెర్ల: పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత అవసరమని వైద్యాధికారి డాక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఆయన ఆస్పత్రి పరిసరాల్లో పరిశుద్ధ్యం పనులు చేయించారు. సీహెచ్‌వో కాంతమ్మ, ఆరోగ్య విదాధికారిణి రాజేశ్వరి, సూపర్‌వైజర్ పంకజ, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.
- బైరెడ్డిపల్లె: పరిసరాల పరిశుభ్రతను అందరూ బాధ్యతగా తీసుకోవాలని బైరెడ్డిపల్లె ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ అన్నారు. స్వచ్ఛ-ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం తిరుమలనాయనికుప్పం గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈవో ఆర్డీ ప్రసాద్, మండల రిసోర్స్ కో-ఆర్డినేటర్ సురేష్‌బాబు, కార్యదర్శులు సదాశివయ్య, బాలాజీ, రెహనాబాను తదితరులు పాల్గొన్నారు.
- వి.కోట: స్వచ్ఛ వి.కోట కోసం ప్రతిజ్ఞరూ కృషి చేయాలని ఏఎంసీ మాజీ చైర్మన్ రామచంద్రనాయుడు అన్నారు. శనివారం వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద మార్కెట్ మండీల వ్యాపారులు, ఇతర సిబ్బందిచే స్వచ్ఛ-ఆంధ్ర కోసం ప్రతిజ్ఞ చేశారు. మార్కెట్ యార్డు కార్యదర్శి సంజీవకుమార్, టీడీపీ నేతలు చౌడప్ప, శబరీష్, వెంకట్రామప్ప, నారాయణస్వామి, రాము పాల్గొన్నారు.
- వి.కోట: ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రజలు ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా పంచాయతీ వాహనంలో పడేయాలని ఎంపీడీవో ఈశ్వరన్, పంచాయతీ ఈవో శివశంకర్ అన్నారు. శనివారం పట్టణంలో అవగాహన కల్పిస్తూ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు.
- పుంగనూరు రూరల్: పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యంగా ఉంటారని శుభారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కళాశాల ఆవరణలో చెత్త, పిచ్చిమొక్కలను తొలగించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గాలివానకు నేలరాలిన మామిడి



పలమనేరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పలమనేరు మండలంలో శుక్రవారం సాయంత్రం కురిసిన గాలివానకు మామిడితోటల్లో 30 శాతం మామిడి కాయలు నేలరాలిపోయాయి. గత సంవత్సరం అంతంత మాత్రమే మామిడి దిగుబడి రాగా ఈ ఏడాది మామిడి పూత విరగ్గాసింది. అయితే రైతులు ఆశించిన మేర పూత నుంచి పిందెలు ఏర్పడలేదు. దీంతో నామ మాత్రంగానే మామిడి చెట్లలో కాపు కనిపించింది. అయితే ఈ మామిడి కాపు శుక్రవారం కురిసిన గాలివానకు 30 శాతం పైగా పిందెలు రాలిపోయాయి. మామిడి రైతులు ఆందోళనలో పడ్డారు.

అంగన్‌వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

రొంపిచెర్ల ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గర్భిణులు, బాలింతలు వారి పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే సేవలు సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో మల్లీశ్వరి అన్నారు. శనివారం రొంపిచెర్ల మండలం బొమ్మయ్యగారిపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో పోషక్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలపై పర్యవేక్షణ ఉండాలన్నారు. పోస్టర్లను ఆవిష్కరించారు. ఎంఎస్‌కే రేష్మ, సూపర్‌వైజర్ శిరీష, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ సుబ్బరాయుడు

పుంగనూరు రూరల్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): పిల్లల నడవడికపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరముందని పుంగనూరు సీఐ సుబ్బరాయుడు పేర్కొన్నారు. శనివారం స్థానిక రాయలసీమ చిల్డ్రన్స్ ఆకాడమి పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పిల్లలు ఏమి చేస్తున్నారు.. ఎవరితో కలుస్తున్నారో గమనించాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా. మొబైల్స్‌కు బానిస లు కాకుండా చూసుకోవాల్సి అవసరం తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. సైబర్ క్రైమ్‌పై పిల్లలు, పెద్దలు అవగాహన కలిగి ఉండాలని వివరించారు. బాలికలకు ఈవ్‌టీజింగ్ లాంటి సమస్యలు వస్తే వెంటనే పోలీసులకు, తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరారు. పాఠశాల డైరెక్టర్ చంద్రమోహన్‌రెడ్డి, రామ్మూర్తి, ఎస్ఐ లోకేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

షటిల్ కోర్టు స్థల పరిశీలన



షటిల్ కోర్టును పరిశీలిస్తున్న డీఆర్వో మనోహర్‌కుమార్

పుంగనూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మదనపల్లె రోడ్డులో ఇటీవల కూల్చివేతకు గురైన ఫ్రెండ్స్ షటిల్ కోర్టు స్థలాన్ని చిత్తూరు డీఆర్వో మనోహర్‌కుమార్ శనివారం పరిశీలించారు. షటిల్ కోర్టు ధ్వంసంపై నిర్వాహకులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఆయన పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థలం రికార్డులను పూర్తి స్థాయిలో పరిశీలించి రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్ఐ ఫణికుమార్, సర్వేయర్ శ్రీనివాసులునాయక్, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఖాదర్‌ఖాన్‌ను కలిసిన అంజుమాన్ కమిటీ సభ్యులు



పుంగనూరు రూరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్‌ఖాన్‌ను మర్యాద పూర్వకంగా పుంగనూరు అంజుమాన్ కమిటీ సభ్యులు శనివారం కలిశారు. మదనపల్లెలో ఆయనతో కలిసి హజ్‌యాత్ర గురించి మాట్లాడినట్లు అంజుమాన్ కమిటీ కార్యదర్శి ఇబ్రహీం, ఉపాధ్యక్షుడు జాఫర్‌ఖాన్, సయ్యద్, ఇస్మాయిల్, ఆరిఫ్‌హుస్సేన్ తెలిపారు.

హిందూ వ్యతిరేక శక్తులను కఠినంగా శిక్షించాలి



ర్యాలీ చేస్తున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

పుంగనూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): హిందూ వ్యతిరేక శక్తులను కఠినంగా శిక్షించాలని, పశ్చిమ బెంగాల్‌లో సీఎం మమతా బెనర్జీని తొలగించి రాష్ట్రపతి పాలన విధించాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం పుంగనూరులో నిరసన ర్యాలీ చేపట్టారు. మమత బెనర్జీ ఫొటోలను దహనం చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. నాయకులు త్రిమూర్తిరెడ్డి, ప్రేమ్‌కుమార్, కృష్ణప్ప, లోకేశ్, మణి, రెడ్డెప్ప, నాగరాజ, సోమశేఖర్ పాల్గొన్నారు.

నేడు చంద్రబాబు జన్మదిన వేడుకలు

కుప్పం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు కుప్పం పురపాలక సంఘం పరిధిలో ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ తెలిపారు. పార్టీ కార్యాలయంలోనే 10 గంటల నుంచి మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు చెప్పారు. టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

గానుగచింతలో...

రొంపిచెర్ల: మండలం గానుగచింతలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఆదివారం నిర్వహించనున్నట్లు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలకు మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరాలు జరుగుతాయని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వైభవంగా రథోత్సవం





శాంతిపురం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని కెనమాకులపల్లె గ్రామంలో వెలిసిన లక్ష్మీనారాయణస్వామి రథోత్సవం శనివారం వైభవంగా సాగింది. లక్ష్మీ నారాయణస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయ ధర్మకర్తలు, గ్రామస్తులు స్వామి అమ్మవార్లకు వేదపండితులచే అభిషేకాలు నిర్వహించి పూజలు చేశారు. మధ్యాహ్నం రథోత్సవంలో జరిగింది. ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు దాతల సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. అంతకు ముందు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షుడు భాష్యం విశ్వనాథనాయుడు, మాజీ ఎంపీపీ నందిగం ఉదయకుమార్‌నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు విజయరామిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయ కుంభాభిషేకం

శాంతిపురం: మండల పరిధిలోని శిలామాకులరాయి గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ ఆలయ కుంభాభిషేక వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం తెల్లవారుజామున అమ్మవారి విగ్రహాన్ని వేదపండితులు వేద మంత్రాల నడుమ ప్రతిష్ఠాపన చేశారు. ఆలయంలో హోమాలు నిర్వహించి పూజలు నిర్వహించారు. గోపురం మీద కలశ స్థాపన చేపట్టారు. అన్నదానం నిర్వహించారు.

సీతారాముల కల్యాణం



పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ఉభయదారులు

కల్లూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలం బోడిరెడ్డిగారిపల్లి పంచాయతీ ఆవులపెద్దిరెడ్డిగారిపల్లిలో శనివారం సీతారాముల కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. అర్చకుల వేదమంత్రాల నడుమ సీతారాముల కల్యాణం ఘనంగా జరిగింది. ఉభయదారులుగా సర్పంచ్ నాగమ్మ, కోదండయ్య దంపతులు వ్యవహరించారు.

అందుబాటులో అగ్నిమాపక పరికరాలుంచాలి



కుప్పం: అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారి ప్రవీణ్ కుమార్



పుంగనూరులోని ఏరియా ఆస్పత్రిలో అవగాహన కల్పిస్తున్న ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు

కుప్పం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు రోగులను కాపాడేందుకు ప్రతి ఆసుపత్రిలో అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచాలని కుప్పం అగ్నిమాపక కేంద్రం అధికారి డి.ప్రవీణ్ కుమార్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఆరో రోజు శనివారం కుప్పం ప్రభుత్వాసుపత్రిలో సిబ్బందికి అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది మోహన్, జయకుమార్, నరేశ్, కృష్ణయ్య, విజయ, సి.రఘుపతి, మణి, రఘుపతి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

- పుంగనూరు రూరల్: అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పుంగనూరు ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి వివరించారు. వైద్యాధికారి మధుసూదనాచారి, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం : ఎమ్మెల్యే



శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జగన్మోహన్

చిత్తూరు అర్బన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం తమదని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తెలిపారు. నగరంలోని పలు ప్రాంతాల్లో రూ.1.05కోట్లతో చేపట్టిన సిమెంటు రోడ్లు, కాలువలకు శనివారం ప్రారంభోత్సవాలు చేశారు. ప్రభుత్వం వచ్చిన పది నెలల్లోనే అభివృద్ధి పనులను చేపట్టి, ప్రారంభోత్సవాలు చేస్తున్నట్లు చెప్పారు. మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ నరసింహప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ 'భాగవతం' చదవండి

చిత్తూరు కల్చరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ భాగవతాన్ని చదవాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త జయరాం రెడ్డి సూచించారు. భాగవతం గొప్పదనాన్ని తెలియజేశారు. శనివారం చైతన్య సాహితి సమితి, హరివిల్లు లలిత కళావేదిక సహకారంతో ప్రముఖ న్యాయవాది ఠాగూర్ నాగిరెడ్డి తన తల్లిదండ్రులు, అత్తమామల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళావేదిక నిర్వాహకులు బి.భాస్కర్‌రెడ్డి, వి.హరినాయుడు, నగరంలోని కవులు, కళాకారులు పాల్గొన్నారు.

'జేఈఈ మెయిన్స్'లో పీఎస్ఎన్ శ్రీవివేకానంద విద్యార్థుల ప్రతిభ



చిత్తూరు సెంట్రల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో పీఎస్ఎన్ శ్రీవివేకానంద విద్యార్థులు అత్యుత్తమ పర్సెంటైల్ సాధించి ప్రతిభ చూపారని కరస్పాండెంట్ పి.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ నాగరాజశెట్టి తెలిపారు. పవన్ కళ్యాణ్ 97.01, యోహిత్ సాయి 96.41, మోహిత కీర్తి 95.89, అనిష్ 95.86, తేజ 95.40, మన్మథరెడ్డి 94.70, సాహితి 94.18, స్నేహ 93.10, గణేష్ 92.78, దిలీప్‌కుమార్ 92.10 పర్సెంటైల్ సాధించారని వివరించారు.

దోమల నివారణతోనే డెంగ్యూకు చెక్

తవణంపల్లె, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): దోమల నివారణతోనే డెంగ్యూను అదుపు చేయొచ్చని జిల్లా మలేరియా నివారణాధికారి వేణుగోపాల్ సూచించారు. శనివారం తవణంపల్లె పీహెచ్‌సీని తనిఖీ చేశారు. అదనపు మలేరియా నివారణాధికారి రామకృష్ణ, సబ్ యూనిట్ అధికారి సుబ్రహ్మణ్యం, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణీ

పెనుమూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పెనుమూరులోని రైతులకు 50 శాతం సబ్సిడీపై 15 ట్రాక్టర్ మడకలు, 13 స్ప్రేయర్లు పంపిణీ చేసినట్లు ఏవో శ్రీనివాస్ తెలిపారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రుద్రయ్యనాయుడు, నేతలు పరమేశ్వర్‌రెడ్డి, నరేంద్రరెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలకు టీవీ వితరణ

పెనుమూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): కేసీపల్లెలోని ఎంపీపీ పాఠశాలకు 32 ఇంచిల స్మార్ట్ టీవీ ఒకటి శనివారం విరాళంగా అందింది. గతంలో ఇక్కడ టీచర్‌గా పనిచేసి, అకాల మరణం చెందిన సురేంద్రరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ఢిల్లీబాబు బహూకరించారు. ఎంఈవోలు రాజేంద్రన్, భాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో 'రన్ ఫర్ జీసస్'

చిత్తూరు కల్చరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నగరంలోని క్రైస్తవులు శనివారం నిర్వహించారు. గుడ్‌ఫ్రైడే మరుసటిరోజున ఈకార్యక్రమం జరుపుకోవడం ఆనవాయితీగావస్తోంది.

త్వరలోనే పట్టాభిషేక మహోత్సవం

చిత్తూరు కల్చరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నగరంలోని కోదండరామాలయంలో చిత్తూరు ఎమ్మెల్యే కోరిక మేరకు పట్టాభిషేక మహోత్సవం త్వరలోనే నిర్వహించనున్నట్లు ఈవో సుబ్రహ్మణ్యం నాయుడు, అర్చకుడు వేణుగోపాల్ తెలిపారు. కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి ఆదేశానుసారం ఐదు రోజులు జరుగుతుందన్నారు.

లోక్‌అదాలత్‌లో అత్యధిక కేసులు పరిష్కరిద్దాం



పోలీసులు, బార్ సభ్యులతో మాట్లాడుతున్న జడ్జి విష్ణువర్మ

నగరి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నగరి జూనియర్ సివిల్ కోర్టులో మే పదో తేదీన జరిగే జాతీయలోక్ అదాలత్‌లో అత్యధిక కేసులు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని నగరి జూనియర్ సివిల్ జడ్జి విష్ణువర్మ పిలుపునిచ్చారు. నగరి కోర్టులో శనివారం డీఎస్పీ అజీజ్, పోలీసులు, బార్ అధ్యక్షుడు, సభ్యులు, ఏపీపీలతో ఆయన సమావేశం నిర్వహించి పలు సూచనలిచ్చారు.

కమనీయం.. సీతారాముల కల్యాణం



పెనుమూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): చార్వాగానిపల్లెలో సీతారాముల కల్యాణోత్సవం శనివారం కమనీయంగా జరిగింది. ఉభయదారులుగా రవికుమార్ దంపతులు వ్యవహరించారు. కట్టాబాబు, పెద్ద రెడ్డెప్ప, రాజేంద్ర, శివ పాల్గొన్నారు.

ఢిల్లీకి 'రెజ్లింగ్ జట్లు' పయనం

చిత్తూరు సెంట్రల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో ఈనెల 21వ తేదీ నుంచి జరగనున్న జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ పోటీల్లో పాల్గొనడానికి జిల్లా జట్లు శనివారం బయల్దేరి వెళ్లాయి. అండర్-17 ఫ్రీ స్టైల్ బాలికల జట్టులో ఇద్దరు, బాలుర జట్టులో ముగ్గురు ఎంపికయ్యారు. వీరికి కిట్లు, ప్రయాణ టికెట్లను టీడీపీ నేత వసంత్‌కుమార్ అందజేశారు. డీఎస్‌డీవో బాలాజి తదితరులు పాల్గొన్నారు.

రైలు నుంచి పడి యువకుడి దుర్మరణం

పూతలపట్టు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): గంగాధరనెల్లూరుకు చెందిన ప్రవీణ్ (21) పనినిమిత్తం తిరుపతికెళ్లి శనివారం సాయంత్రం స్వగ్రామానికి తిరిగి రైలులో బయల్దేరాడు. ముత్తిరేవుల సమీపాన రైలు నుంచి పడటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. చిత్తూరు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రత్యామ్నాయ ఆదాయంపై పాడి రైతులు దృష్టి పెట్టాలి

బంగారుపాళ్యం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పాడిరైతులు ప్రత్యామ్నాయ ఆదాయంపై దృష్టి పెట్టాలని పశుశంవర్ధక శాఖ ఇన్‌చార్జి జేడీ ఆరీఫ్ సూచించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో పాడిరైతులకు గొర్రెలు, మేకలు, బ్రాయిలర్, పెరటి కోళ్ల పెంపకంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. సెక్ ఛైర్మన్ శ్రీనివాసులు నాయుడు, మాజీ ఛైర్మన్ రమేష్ బాబు, బాలాజీ హేచరీస్ మేనేజర్ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి: మురళీమోహన్



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీమోహన్

పూతలపట్టు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రజలు తమ ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ పిలుపునిచ్చారు. శనివారం పూతలపట్టులో జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. టీడీపీ మండల కన్వీనర్ దొరబాబు చౌదరి, మాజీ కన్వీనర్ చంద్రమౌళి, నేతలు మురళి, రజిని, గణపతి నాయుడు, సీకే చిట్టి, సీఐ కృష్ణ మోహన్, ఎంపీడీవో నాగరాజు, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, ఏవో మధురవాణి పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: 'స్వచ్ఛత అనేది మన బాధ్యత మాత్రమే కాదు.. సమాజానికి మనం ఇచ్చే బహుమతి' అని ఏఆర్ డీఎస్పీ చిన్నికృష్ణ అన్నారు. 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని శనివారం చిత్తూరులోని ఏఆర్ పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వేలూరు రోడ్డులో ఉన్న మున్సిపల్ పార్కులో వ్యర్థాలను తొలగించారు.

చిత్తూరు కలెక్టరేట్: అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛాంధ్ర సాధ్యమని డీఆర్వో మోహన్‌కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని మెయిన్ హాలు వద్ద వివిధశాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులతో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కలెక్టరేట్‌లోని వ్యర్థాలను సిబ్బంది తొలగించారు.

వరసిద్ధుడి ఆలయ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం

ఐరాల(కాణిపాకం), ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): వరసిద్ధుడి ఆలయ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందామని ఏఈవో ఎస్వీ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఆలయ అతిథిగృహం నుంచి బస్టాండు, అన్నదానసత్రం, ఈవో కార్యాలయం, మాడ వీధులను శనివారం శుభ్రం చేశారు.


నగరి: పట్టణంలోని సంతమైదానం, ఆర్టీసీ బస్టాండు ప్రాంతాలను మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేశారు. మున్సిపల్ కార్యాలయం నుంచి టవర్‌క్లాక్ జంక్షన్ వరకు ర్యాలీ చేశారు. అక్కడ మానహారం నిర్వహించి, 'స్వచ్ఛాంధ్ర' ప్రతిజ్ఞ చేశారు. కమిషనర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు సురక్షిత మంచినీరు అందించండి: కలెక్టర్

బంగారుపాళ్యం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు సురక్షిత మంచినీరు అందించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. శనివారం బంగారుపాళ్యం మండలంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాలేరు గ్రామ పంచాయతీలో ఉన్న చెత్త నుంచి సంపద కేంద్రాన్ని పరిశీలించారు. గ్రీన్ అంబాసిడర్లతో సమావేశమయ్యారు. వారు తమకు జీతాలు పెంచాలని, బీమా సౌకర్యం కల్పించాలని కోరడంతో డీపీవో సుధాకర్ రావు స్పందిస్తూ రూ.10వేల జీతం ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం ఆదేశాలిచ్చినట్లు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. బంగారుపాళ్యం దళితవాడలోని ట్యాంకును శుభ్రం చేసే విధానాన్ని డీపీఆర్సీ కో-ఆర్డినేటర్ షణ్ముగం నుంచి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన పశువుల నీటితొట్టిలను గమనించారు. స్థానిక ముత్యాలమ్మను దర్శించుకున్నారు. మండల కేంద్రంలో 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ కలెక్షన్ సెంటరును పరిశీలించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసిబ్బందితో సమావేశమై పలు సూచనలిచ్చారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, విధుల్లో అలసత్వం వహించొద్దన్నారు. తహసీల్దార్ బాబూ రాజేంద్రప్రసాద్, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీధర్, మాజీ జడ్పీ ఛైర్మన్ కుమార్ రాజా, సర్పంచు ఉమాదేవి, ఉప సర్పంచు కామరాజు, ఎంపీటీసీ పద్మావతి, పంచాయతీ కార్యదర్శి యుగంధర్, అవంతి తదితరులు పాల్గొన్నారు.



వాటరు ట్యాంకు శుభ్రం చేసే విధానాన్ని తెలుసుకుంటున్న కలెక్టర్ సుమిత్‌కుమార్



నూర్ బాషా సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా గఫూర్



వెదురుకుప్పం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నూర్ బాషా (దూదేకుల) ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెదురుకుప్పం మండలం నల్లవెంగనపల్లి గ్రామ పంచాయతీ వేపేరికి చెందిన డీజీ గఫూర్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సయ్యద్ బాజీ శనివారం ఉత్తర్వులిచ్చారు. గఫూర్ మాట్లాడుతూ.. నూర్ బాషా హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. తనకీ పదవి రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

వెదురుకుప్పం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం మండలం ఎంఎం విలాసం గ్రామానికి చెందిన ఎన్.గోపాలరాజుకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరు చేయించిన రూ.10లక్షల చెక్కును రాష్ట్ర ప్రభుత్వ విప్ థామస్ అందజేశారు. శనివారం కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర రాజు, టీడీపీ మండల అధ్యక్షుడు చెంగల్రాయ యాదవ్, వన్నియ కుల క్షత్రియ రాష్ట్ర డైరెక్టర్ రాజేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

'ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పించండి'

విజయపురం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ బడుల్లోనే మీ పిల్లలను చేర్పించండి అంటూ తల్లిదండ్రులకు యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మణిగండన్ పిలుపునిచ్చారు. బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలనే పోస్టరును విజయపురంలో శనివారం ఎంఈవో శ్యామల ఆవిష్కరించారు

గంగాధరనెల్లూరు: ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గణేష్‌కుమార్, మండల అధ్యక్షుడు రాజేంద్రన్, ఎంఈవోలు ఆంజినేయులుశెట్టి, గుణశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొటేషన్ల ఆహ్వానం

చిత్తూరు కల్చరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): గిరింపేట దుర్గాంబ ఆలయంలో అమ్మవారికి వచ్చేనెలలో నిర్వహించే గంగజాతర పుష్పపల్లకి సేవకు అవసరమయ్యే సామగ్రి సరఫరా చేయడానికి అనుభవం ఉన్న కాంట్రాక్టర్లనుంచి కొటేషన్లు ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు ఆలయ ఈవో మునిశేఖర్ తెలిపారు. ఈనెల 28వ తేదీలోపు ఆలయ పరిపాలన కార్యాలయానికి కొటేషన్లను అందజేయాలని కోరారు.

వైభవంగా ఇష్టకామేశ్వరుడి కల్యాణోత్సవం



విజయపురం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పన్నూరులో ఆనంద వల్లీదేవీ సమేత ఇష్టకామేశ్వర స్వామి కల్యాణోత్సవం శనివారం వైభవంగా జరిగింది. సాయంత్రం స్వామివారిని పురవీధుల్లో ఊరేగించడంతో మూడ్రోజుల పాటు నిర్వహించిన ఆలయ జీర్ణోద్ధరణ, మహాకుంభాభిషేకం ముగిసింది. ఆలయ ధర్మకర్త మదనగోపాలరాజు, మాజీ ధర్మకర్త విష్ణువర్ధన్‌రాజు, కార్యనిర్వాహకుడు రఘునాథరెడ్డి, పురోహితులు బాలసుబ్రహ్మణ్యశర్మ, అన్నదాన నిర్వాహకులు కుమారస్వామిరాజు, శ్యాంసుందర్, గ్రామస్తులు భక్తవత్సలంరెడ్డి, ముకుందరెడ్డి పాల్గొన్నారు.

వసంతోత్సవాలు ప్రారంభం

వెదురుకుప్పం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): కార్వేటినగరంలోని రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం వసంతోత్సవాలను టీటీడీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. మధ్యాహ్నం ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం జరిగింది. సాయంత్రం స్వామి, అమ్మవార్లను తిరుచ్చి వాహనంపై అధిష్ఠింపజేసి గ్రామవీధుల్లో ఊరేగించారు. ఆలయ అధికారి సురేష్ కుమార్, వేదపండితులు రమేష్, శబరి, గోపాలాచారి, వేదపారాయణులు శర్మ, షరాబ్ బాబు సురేష్ భక్తులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలందాలి: టీడీపీ

విజయపురం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చూడాలని కార్యకర్తలకు చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి చినబాబు సూచించారు. శనివారం మహారాజపురంలో క్లస్టర్ పరిధిలోని టీడీపీ కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. అనంతరం కోసలనగరంలో బూత్, గ్రామ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. చిత్తూరు పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శిబాలసుబ్రహ్మణ్యంరాజు, మండల అధ్యక్షుడు రమేష్‌రాజు, తెలుగు మహిళ అధ్యక్షురాలు గుణభూషణమ్మ, ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, మాజీ జడ్పీటీసీ వసంతసుధాకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

సారా స్థావరాలపై దాడులు

పాలసముద్రం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నరసింహపురం పంచాయతీ అయ్యవారికండ్రిగలో శనివారం సారా స్థావరాలపై పోలీసులతో కలిసి ఎక్సైజ్ డీఎస్పీలు సుబ్రహ్మణ్యం, కృష్ణకిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో దాడులు చేశారు. 1,800 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేసి.. 50 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. సారా తయారు చేసిన గోపాల్‌పై కేసు నమోదు చేసినట్లు కార్వేటినగరం ఎక్సైజ్ సీఐ శిరీష తెలిపారు. ఎస్‌ఐ చిన్నరెడ్డెప్ప పాల్గొన్నారు.

22న బీఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ క్యాంప్

గంగాధరనెల్లూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు నగరంలోని బీఎస్ఎన్ఎల్ ప్రధాన కార్యాలయంలో ఈనెల 22వ తేదీన ఉదయం 10.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కస్టమర్ సర్వీస్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు డీఈ సురేంద్రనాథ్ తెలిపారు. ఏ ప్రాంతంలోనైనా సిగ్నల్, ఫైబర్ కనెక్టవిటీ సమస్యలున్నా అధికారులకు వినియోగదారులు తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

'స్వచ్ఛాంధ్ర' కోసం సమష్టి కృషి చేద్దాం

● రాష్ట్ర ప్రభుత్వ విప్ థామస్ పిలుపు



కార్వేటినగరంలో చెత్త ఊడుస్తున్న థామస్

వెదురుకుప్పం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కోసం సమష్టి కృషి చేద్దామని రాష్ట్ర ప్రభుత్వ విప్ వీఎం థామస్ పిలుపునిచ్చారు. శనివారం కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయ సముదాయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రీన్ అంబాసిడర్లతో కలసి చెత్త ఊడ్చారు. ఎలక్ట్రానిక్ వస్తువుల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో చంద్రమౌళి, ఏపీఎం కవిత, ఏడీఈ చంద్రబాబు, కార్వేటినగరం టీడీపీ అధ్యక్షుడు చెంగల్రాయ యాదవ్, వన్నియ కుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రాజేంద్రరెడ్డి, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి యుగంధర్ పొన్న, టీడీపీ నాయకులు యోనా, రాజా, రవియాదవ్, సంధాని, నాగేశ్వరరాజు, జనార్దనరాజు, చెంగల్రాయులు, డిల్లీబాబురెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.





